# వర్కింగ్ జర్నలిస్ట్

## సమాచార స్రవంతి

సంపుటి : 12 సంచిక : 2 జనవరి 2023 వెల : రూ.5/-





ఫెడరేషన్ కేంద్ర కార్యాలయంలో 2023 నూతన సంవత్సర వేడుకల దృశ్యం



బ్రాడ్‌కాస్ట్ మీడియా జర్నలిస్టుల 2023 నూతన సంవత్సర వేడుకల దృశ్యం



గ్రామీణ జర్నలిస్టులపై వృత్తివన్ను భారం మోవవద్దని కోరుతూ కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ నాయకులు




గ్రామీణ జర్నలిస్టులపై వృత్తివన్ను భారం మోపవద్దని కోరుతూ ఎమ్మిగనూరులో నిరసన ప్రదర్శన చేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు



తిరువతి వర్యటనకు విచ్చేసిన ప్రెస్ అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావును కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన ఫెడరేషన్ ప్రతినిధులు

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 12 జనవరి 2023 సంచిక: 2**


## లోపలి పేజీల్లో...


పత్రికలపై సెన్సార్ కత్తి .............. 4

ఇది అప్రకటిత ఎమర్జెన్సీ ............ 5

జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ ................................ 6

పశ్చిమబెంగాల్ మీడియాపై పెరిగిన దాడులు ........................ 7

జర్నలిస్టుల రైల్వేరాయితీ పునరుద్దరించాలి ............ 8

మీడియా అక్రిడిటేషన్ల గడువు పెంపు ........................... 9

భారత్‌లో మానవహక్కులకు విఘాతం ....................... 10

చింతలపూడి నియోజకవర్గ కమిటీ ఏర్పాటు .................................. 15

ఎపిబిజెఎ ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఏర్పాటు ............................. 17

జర్నలిస్టు సమస్యల ..................... 19

సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ కృషి ....... 21

అనాథలకు దుప్పట్లు పంచిన ఫెడరేషన్ ....... 22



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

జి.ఆంజనేయులు
ఎస్.వెంకట్రావు
వి.నవీన్‌రాజ్
ఎమ్. శ్రీనివాస్
బి.ఎన్.ప్రసాదరావు
వి.గోపి
వి.రామారావు
ఆర్.రామాంజనేయులు
బి. ఈశ్వరరావు
కె.వేణుగోపాలరావు
టి.మద్దులేటి
వి.భక్తవత్సలం
ఒ.శాంతి
ఎస్.మురళీశంకర్
కె.ఎస్.శంకరరావు
జి. శీనుబాబు
డి.మధుసూదనరావు

డిజైనర్:

PUBLISHED, PRINTED AND EDITED BY
G. Anjaneyulu on behalf of
Andhra Pradesh Working
Journalists Federation
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi
Sapphire, Golconda 'X' Roads, Musheerabad,
Hyderabad-500 020, A.P. Ph:040-27671067

PRINTED AT
Prajashakthi, M.B. Bhavan, Near RTC Cross
Roads, Hyderabad-500 020.

EDITOR
A.Amaraiah
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# గ్రామీణ జర్నలిస్టులపై వృత్తిపన్ను

గ్రామీణ ప్రాంత జర్నలిస్టులు వృత్తిపన్ను చెల్లించాలని కోరుతూ అమలాపురంలో నోటీసులు జారీ చేశారు. గతంలో రాజంపేటలో ఈ విధంగా జారీ చేసిన నోటీసుల సందర్భంగా జర్నలిస్టులు చేపట్టిన ఆందోళన ఫలితంగా తాత్కాలికంగా ఆ యోచన ఆగింది. తిరిగి ఆరేడు నెలల తరువాత వాణిజ్య పన్నుల విభాగం నోటీసులు జారీ చేసింది. ఐదు సంవత్సరాల బకాయిలతో పాటు అపరాధరుసుం చెల్లించాలని కోరారు. న్యాయవాదులు, ఆడిటర్లు తదితర వృత్తుల్లోని జాబితాలో జర్నలిస్టులు కూడా ఉన్నారు. అయితే పత్రికారంగంలో పనిచేస్తూ యాజమాన్యాల నుంచి వేతనాలు పొందే జర్నలిస్టులందరి వృత్తిపన్ను వారి వేతనాల నుంచి మినహాయిస్తున్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులు తమ జీవిక కోసం ఇతర పనులు చేసుకునేవారు అధికం. దానికితోడు గ్రామీణ జర్నలిస్టులకు మీడియా యాజమాన్యాల నుంచి వేతనాలు వస్తున్న స్థితి లేదు. వారికి నెలవారీ వేతనాలు రావు. యాజమాన్యాల నుంచి ప్రావిడెంట్ ఫండ్, ఆరోగ్యబీమాతో పాటు ఏ రకమైన సదుపాయాలు ఉండవు. ఉద్యోగ భద్రత అంతతమాత్రమే. ఎవరిని ఎప్పుడు తీసేస్తారో తెలియని స్థితి. ఈ పూర్వరంగంలో ప్రస్తుతం గ్రామీణ జర్నలిస్టులే యాజమాన్యాలకు ఎదురు జీతాలిస్తున్న పరిస్థితి నేడు కొనసాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఆరోగ్యబీమా, సమగ్ర బీమా, రాయితీపై ప్రయాణం చేసే సదుపాయం కల్పించి తోడు నిలుస్తూ గ్రామీణ విలేకరులపై వారికి అక్రిడిటేషన్లు ఉన్నందున వృత్తిపన్ను చెల్లించాలని నోటీసులు జారీ చేయడం ఎంతమాత్రం సమంజసం కాదు. అందుకు భిన్నంగా గ్రామీణ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై వాస్తవానికి ప్రభుత్వం స్పందించాలి. ఇక చిన్న పత్రికల విషయానికి వస్తే ప్రతి జిల్లా నుంచి ప్రచురితమవుతున్న పత్రికల సంఖ్య తక్కువేమీ కాదు. ప్రభుత్వం అందించే సమాచారం ఆధారంగానే తక్కువమంది సిబ్బందితో పనిచేస్తున్నాయి. ఈ వృత్తిపన్ను వారికి కూడా భారమే. గ్రామీణ జర్నలిస్టులుగా పనిచేస్తున్నవారిలో ఎక్కువమంది ఇతర వ్యాపకాలలో ఉన్నారు. వ్యవసాయంతో పాటు ఇతర పనులు చేసుకుంటూ తమ జీవికను సాగిస్తున్నారు. వారు తాము చేస్తున్న ఇతర పనుల్లో ఏదో ఒక రూపంలో పన్నులు చెల్లిస్తూనే ఉన్నారు. కనుక గ్రామీణ ప్రాంత విలేకరలపై అదనంగా వృత్తిపన్ను భారం మోపడం ఎంతమాత్రం సమంజసం కాదు. అందుకు బదులుగా ప్రస్తుత యాజమాన్యాల వైఖరి మార్చే ప్రయత్నం జరగాలి. వీటికి తోడుగా మారిన పరిస్థితుల్లో మొత్తం మీడియా పనితీరును సమీక్షించి ఈ రంగాన్ని సమూలంగా మార్చాల్సిన అవసరం ఉంది. అభద్రతతో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఇతర సిబ్బందికి ఊరట కలిగించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. మండలస్థాయి వరకు విస్తరించిన మీడియా వ్యవస్థ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా మరింత చక్కగా పనిచేసేందుకు అనువైన స్థితిని యాజమాన్యాలు కల్పించేందుకు ప్రభుత్వం వారిపై వత్తిడి తీసుకురావాలి.

# పత్రికలపై సెన్సార్ కత్తి

పత్రికలపై పరోక్షంగా సెన్సార్‌షిప్ విధించేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నదనేందుకు ఇదొక ఉదాహరణ. పి ఐ బి నిజనిర్ధారణ విభాగం ఫేక్ గా నిర్ధారించిన పోస్టులను తొలగించేలా ఐటీ రూల్స్‌కు సవరణ ప్రతిపాదించిన కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటీ శాఖ మీడియాపై ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారనే అభిప్రాయానికి బలం చేకూరుస్తున్నది. ఆ సవరణలపై ఎడిటర్స్ గిల్డ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. దీని ద్వారా పత్రికలపై సెన్సార్షిప్ విధించడం ప్రభుత్వానికి సులువుతుందని ఆందోళన తెలియజేసింది. ఈ నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె)తో పాటు అనేక జర్నలిస్టు సంఘాలు కూడా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

న్యాయమూర్తుల నియామకాల్లో పారదర్శకత పేరిట న్యాయవ్యవస్థతో ఘర్షణ పడుతున్న కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రజాస్వామ్యానికి నాలుగో మూల స్తంభమైన పత్రికా వ్యవస్థపై దృష్టి సారించింది. ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి)లోని నిజ నిర్ధారణ వార్త విభాగం ఫేక్ గా నిర్ధారించిన వార్తా కథనాలను, ఏ వార్త కథనాన్ని అయినా ఫేస్‌బుక్, యూట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాలు తొలగించాల్సిందే అంటూ ఒక ప్రతిపాదనను తెరపైకి తెచ్చింది. ఈ మేరకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంటర్మీడియట్ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎతిక్స్ రూల్స్ 2021 కింద కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటి శాఖ ఒక సవరణను ప్రతిపాదించింది. పి ఐ బి మాత్రమే కాదు ప్రభుత్వానికి చెందిన మరో అధీకృత నిజ నిర్ధారణ సంస్థ అయినా ఒక వార్త నిజం కాదు అని ప్రకటిస్తే అలాంటి వార్తలను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాల్సిందేనని ప్రతిపాదిత ముసాయిదా సవరణలో పేర్కొంది. సామాజిక మాధ్యమాలతో పాటు ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్ ఫామ్స్ కూడా ఈ నిబంధనల పరిధిలోకి తీసుకువస్తూ ముసాయిదా సవరణలను ప్రతిపాదించింది. అయితే ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ సవరణలపై పౌర సమాజాన్నించి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇది అమల్లోకి వస్తే ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుచూ వచ్చే కథనాలను నిజ నిర్ధారణ పేరుతో ఆన్‌లైన్ నుంచి తొలగించి వేసే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఎడిటర్స్ గిల్డ్ అఫ్ ఇండియా సైతం దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక లేఖ రాసింది. ప్రభుత్వం పై చేసే సహేతుకమైన విమర్శల గొంతు నొక్కే సవరణగా దీన్ని అభివర్ణించింది. ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ సవరణ ద్వారా పత్రికలపై సెన్సార్ షిప్ విధించటం ప్రభుత్వానికి సులువుతుందని ఆందోళన వెలిబుచ్చింది. ఫేక్ వార్తల నిర్ధారణ పూర్తిగా ప్రభుత్వం చేతుల్లో ఉండకూడదు. ఇది పత్రికలపై సెన్సార్‌షిప్‌కు దారితీస్తుంది అని తన లేఖలో పేర్కొంది. తప్పుడు సమాచారం పై చర్యలు తీసుకోవడానికి ఇప్పటికే పలు చట్టాలు అమల్లో ఉన్న విషయాన్ని ఎడిటర్స్ గిల్డ్ గుర్తు చేసింది. నిజానికి 2021 మార్చిలో ఐటీ రూల్స్ ను ప్రవేశపెట్టినపుడు కూడా తాము అందులోని పలు అంశాలపై అభ్యంతరాలు లేవనెత్తామని గుర్తుచేసింది. తాజా సవరణ ప్రతిపాదనను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా డిజిటల్ మీడియాను నియంత్రించడానికి సంబంధించి పత్రిక సంస్థలు మీడియా వ్యవస్థలు ఇతర భాగస్వామ్యులతో అర్థవంతమైన చర్చలు జరపాలని సూచించింది. 2019 నుంచి సిబిఐ లో నియనిర్ధారణ విభాగం కొత్తది కాదు పిఐబి లో నిజ నిర్ధారణ విభాగం కొత్తది కాదు, 2019లోనే దాన్ని ఏర్పాటు చేశారు ఒక విభాగం కూడా అందులో కనిపిస్తుంది వివిధ మంత్రిత్వ శాఖలు విభాగాలు ప్రభుత్వ పథకాలకు సంబంధించి వచ్చే వార్తలు నిజమా కాదా నిర్ధారించడానికి విభాగాన్ని ఏర్పాటు చేశారు. చాలాసార్లు ఈ విభాగం ప్రభుత్వానికి సంబంధించి వచ్చే కథనాల్లో తాను ఫేక్ గా భావించిన వాటిని తప్పు దోవ పట్టించేదిగా భావించిన కథనాలను గుర్తిస్తూ ఉంటుంది. అయితే తాను వాటినే అలా ఎందుకు గుర్తించింది వివరంగా మాత్రం చాలా అరుదుగా ఇస్తూ ఉంటుంది. ఇతరుల తప్పులు ఎంచడం మాట అటు ఉంచితే ఆ విభాగమే పప్పులో కాలేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఉదాహరణకు 2020లో ఇంటలిజెన్స్

భారత ప్రభుత్వం 2021 ఐటి చట్ట నిబంధనలకు సవరణ చేసిన ముసాయిదా అప్రకటిత ఎమర్జెన్సీని తలపిస్తున్నదని నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్.ఎ.జె) అభిప్రాయపడింది. బ్రిటీషు కాలంలో యుద్ధ వార్తల సమయంలో, ఇందిరాగాంధీ హయాంలో దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో అమలు చేసిన నిబంధనలను ప్రస్తుత ప్రజాస్వామ్యయుగంలో అమలు చేసేందుకు ప్రయత్నించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఎన్ఎజె ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ప్రజాస్వామ్య మూలసూత్రాలను ఉల్లంఘించడమే కాక మీడియా స్వేచ్ఛకు విఘాతం కలిగించడమే అవుతుందని ఆగ్రహం వెలిబుచ్చింది. ఇప్పటికే ఎడిటర్స్ గిల్డ్ ఈ అంశంపై తీవ్రంగా స్పందించాయని పేర్కొంది.

2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లపై

# ఇది అప్రకటిత ఎమర్జెన్సీ

## ఎన్ఎజె ఆందోళన

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బి.బి.సి) రూపొందించిన డాక్యుమెంటరీని దృష్టిలో పెట్టుకొని ఆ సమాచారం ప్రచారంలోకి రాకూడదనే ఉద్దేశంతో చేసిన పనిగా కనిపిస్తున్నదే తప్ప మరోటి లేదని అభిప్రాయపడింది. ఈ నిబందనల వల్ల ప్రెస్ ఇన్ఫర్‌మేషన్ బ్యూరో (పిఐబి) పోలీస్ ఇన్ఫర్మేషన్ బ్యూరోగా వ్యవహారించేందుకు అవకాశం కల్పిస్తున్నదే తప్ప సమాచారం సజావుగా చేరవేసేందుకు ఎంతమాత్రం తోడ్పడదు. దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో ప్రభుత్వం నిరంకుశ వైఖరితో అమలుచేసే ప్రెస్ సెన్సార్‌షిప్‌ను అనుసరిస్తున్నది తప్ప మరొకటి కాదని అభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వ చేపట్టిన, చేపడుతున్న పనులకు సంబంధించిన వార్తలను, సమాచారాన్ని అందజేసే బాధ్యతలు నిర్వర్తించాల్సిన పిఐబి అందుకు భిన్నంగా ఈ పోలీస్ పని నిర్వహించటం ఎంత మాత్రం సమంజసం కాదని అభిప్రాయపడింది. ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే సమాచారం ప్రసారం చేసే వారిని నిరోధించడం మినహా మరొకటి కాదు.

తప్పుడు వార్తల పేరుతో ఆంక్షలు విధించి తమకు అనుకూలంగా లేని వార్తలు ప్రచురితం కాకుండా, ప్రసారం కాకుండా చేసేందుకు సాగించే ప్రయత్నమే ఇది. సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పరిధిలో ఉన్న పిఐబి బ్రిటిష్ కాలంలో యుద్ధ వార్తలను నిరోధించటానికి యుద్ధ వార్తలు ఏవి వెళ్లాలి చూసేందుకు వీలుగా చేసిన పనిని ప్రస్తుతం అన్ని రకాల సమాచారానికి వర్తించడం ఎంత మాత్రం సమంజసం కాదని అభిప్రాయపడింది. మీడియాకు అధికార సమాచారం అందించే బాధ్యత చూడాల్సిన పిఐబి అందుకు భిన్నంగా వ్యవహరించడం సరికాదని స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. పి ఐ బి కొన్ని ప్రత్యేక సందర్భాలలో అక్రిడిటేషన్ కలిగి ఉన్న విలేకరులకు కూడా సమాచారం అందించకుండా తిరస్కరించే ప్రయత్నం చేయడం కూడా సరైనది కాదని ఎన్ఎజె తప్పు పట్టింది. వివిధ విశ్వవిద్యాలయాల్లో బిబిసి రూపొందించిన డాక్యుమెంటరీని ప్రసాదం చేసి విద్యార్థులపై కేసులు పెట్టే ప్రయత్నం చేయడాన్ని కూడా నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఖండించింది. ఇది పూర్తిగా పత్రిక స్వేచ్ఛపై పౌర హక్కులపై జరుగుతున్న దాడిగా అభివర్ణించింది.

నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్ట్సు అనుబంధంగా ఉన్న వివిధ రాష్ట్రాలకు చెందిన సంఘాలు ఎపి వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడర1షన్, ఎపి బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్సు అసోసియేషన్, ఎన్ఎజె తెలంగాణ శాఖ థ నిబంధనలను ఉపసంహరించాలని కోరాయి.

# సెన్సార్ కత్తి

( 4వ పేజీ తరువాయి)

బ్యూరో ఐబి ఇచ్చిన నియామక నోటీసును సిబిఐ నిజంగా ఫేక్‌గా నిర్ధారించింది. కేంద్ర సమాచార ప్రసార శాఖకు చెందిన ఆ తప్పును ఎత్తిచూపాక సరిదిద్దుకుంది. ఇటువంటి పరిస్థితుల్లో తప్పుడు వార్తల నిర్ధారణ ప్రభుత్వ విభాగాల చేతుల్లో ఉండడమంటే వాస్తవాలు వెలికిరాకుండా అడ్డుకోవడమే అవుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరిని విడనాడి ఇటువంటి నిబంధనలను వెనక్కు తీసుకునే ప్రయత్నం చేయాలి.

# జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమ లక్ష్యంగా ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ లో పనిచేస్తున్నాయని ఎన్ఏజే కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఇక్కడ విశాఖపట్నంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఏపీ ఎన్జీవో భవన్లో 2023 ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శ్రీనుబాబు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్బన్ అధ్యక్షుడు వి. నారాయణ్‌తో కలిసి శ్రీనుబాబు పాత్రికేయులతో మాట్లాడుతూ 15 రోజులపాటు విశాఖ జిల్లా సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో వేరువేరుగా అక్కడ సభ్యత్వంలో నమోదు ప్రక్రియ ఉంటుందన్నారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తి చేయడం, వాటిని నిబంధనల ప్రకారం కార్మిక శాఖ కమిషనర్‌కు, ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందన్నారు. అందువల్లే తమ రెండు అసోసియేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుని గతంలోనే ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టులకు సంబంధించి సమస్యలుగా ఉన్న అంశాలైన జర్నలిస్టుల ఇళ్లస్థలాలు, ఆరోగ్యబీమా, ప్రమాద బీమా పాలసీలు అందజేసేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. అంతే కాకుండా అక్రిడిటేషన్ నిబంధనలను సవరించేందుకు, కమిటీల్లో జర్నలిస్టుల







# పశ్చిమ బెంగాల్‌లో మీడియాపై పెరిగిన దాడులు

పశ్చిమ బెంగాల్లో స్థానిక అధికారులు, స్థానిక సంస్థలు జర్నలిస్టులపై దాడులు చేయడానికి నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్ తీవ్రంగా ఖండిస్తోంది. స్థానిక సంస్థల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలను బయటపెట్టే ప్రయత్నం చేస్తున్న పత్రికలపై బ్రాడ్‌కాస్ట్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులపై అక్రమంగా కేసులు బనాయించడం, దాడులు చేయడాన్ని ఎన్.ఎ.జె. మీడియా స్వేచ్ఛకు విఘాతంగా భావిస్తోంది. పశ్చిమ బెంగాల్‌లోని చిన్న పత్రికలు, స్థానిక కేబుల్ మీడియా నెట్వర్క్ పనిచేస్తున్న మీడియా విభాగాలపై పశ్చిమ బెంగాల్లోని స్థానిక సంస్థలు దాడికి పాల్పడ్డాన్ని ఎన్ఏజే తీవ్రంగా ఖండిస్తోంది. ఈ దాడుల గురించి జాతీయ మీడియాలో ఎటువంటి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. స్థానిక విషయంగా పరిగణించి పట్టించుకోని సందర్భాలే ఎక్కువ.

పశ్చిమ బెంగాల్లోని నాడియా జిల్లాలో పనిచేస్తున్న ఎనిమిది మంది జర్నలిస్టులపై ఈ తరహా అక్రమ కేసులు నమోదయ్యాయి. స్థానిక సమస్యలుగా ఉన్న రోడ్ల నిర్మాణం, మంచినీటి సదుపాయం, స్థానిక ప్రజల అవసరాలకు సంబంధించిన సమస్యలపై ఎదురయ్యే అవకతవకలు, లంచాలు తీసుకునే అంశాలపై వార్తలు రాసిన జర్నలిస్టులను అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారు. ఉదాహరణకు నీటి కనెక్షన్ల కోసం మూడు వేల రూపాయలు స్థానిక సంస్థల అధికారులు డిమాండ్ చేస్తున్నారనే వార్త రాసిన వారిపై అక్రమంగా కేసులు దాఖలు చేశారు. వారిపై మోపిన అభియోగాలు చాలా తీవ్రమైనవి. ఈ తరహా కేసులు దాఖలు చేయడాన్ని ఎన్.ఎ.జె. అధ్యక్షులు ఎస్.కె. పాండే, సెక్రటరీ జనరల్ ఎన్ కొండయ్య తీవ్రంగా ఖండించారు.

ఇక్కడి జర్నలిస్టులపై సెక్షన్ 506 కింద నేరపూరితంగా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని కేసు నమోదు చేయడంతో పాటు ప్రభుత్వ అధికారుల విధులకు భంగం కలిగిస్తున్నారని సెక్షన్ 186 కింద, అలాగే నేరపూరిత కుట్రకు పాల్పడ్డారనే పేరుతో 120 సెక్షన్లపై కేసు నమోదు చేశారు.

ఈ కేసులో ఉన్న జర్నలిస్టులు జంతర్‌చితి ఎడిటర్ శోవిక్ బెనర్జీ, సీఎం బంగ్లా పత్రిక విలేఖరి లోకేష్ దేవనాథ్, పురోతన్ ముక్తిదూత్ ఎడిటర్ హిమాంగోకర్ భట్టాచార్య, తార్ న్యూస్ జిల్లా కరస్పాండెంట్ నీలోయి భట్టాచార్య, సీఎన్ న్యూస్ విలేఖరి ప్రసేన్‌జిత్ చౌదరి, సీఎం బంగ్లా సీనియర్ ఫోటోగ్రాఫర్ సుభాష్ సేన్, సీఎం బంగ్లా విలేఖరి అమిత్‌సేన్ గుప్తా, టీవీ9 బంగ్లా జిల్లా కరస్పాండెంట్ మహాదేవ్ కుందులు. రాష్ట్ర రాజధాని, మహానగరాల్లో పనిచేసే జర్నలిస్టులపై కాపెడుతున్న కేసులకు తోడు ఇప్పుడు స్థానిక అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వారిపై కేసులు పెట్టడం గమనార్హం.

ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్లో విలేకరులపై అక్రమంగా కేసులు నమోదు చేయడం చాలా పెరిగిపోయింది. ఇటువంటి అక్రమ కేసులు నమోదు చేసిన విషయమై వెంటనే విచారణ జరిపించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని, నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎన్ఏజె ప్రభుత్వాన్ని పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని కోరుతోంది.

## జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

(6వ పేజీ తరువాయి)

సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించేందుకు వైలైన నిర్ణయాలను ప్రభుత్వం తీసుకునే దిశగా యోచన చేస్తున్నట్టు తనకు రాష్ట్ర కార్యవర్గం ద్వారా సమాచారం అందిందన్నారు. త్వరలోనే ఢిల్లీ వేదికగా ఎన్.ఎ.జె, ఢిల్లీ జర్నలిస్టు యూనియన్ (డి.యు.జె)ల ఆధ్వర్యంలో ఆయా రాష్ట్రాల కార్యవర్గాలతో కూడిన ప్రత్యేక ప్లీనరీ సమావేశాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలియజేశారు. అలాగే జర్నలిస్టులకు సంబంధించిన సమస్యలను జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎ.జె. జాతీయ కౌన్సిల్ సభ్యులు జి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఎ.పి.బి.జె.ఎ) జిల్లా అధ్యక్షులు ఇరోజు ఈశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.




# జర్నలిస్టుల రైల్వే రాయితీ పునరుద్ధరించాలి

## కేంద్ర ఐటి శాఖ మంత్రికి ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి

జర్నలిస్టులకు రైల్వే పాస్ లకు ప్రయాణాల్లో రాయితీని పున్నారుద్ధరించాలని కర్నూలు పర్యటనలో భాగంగా కర్నూలు కు వచ్చిన కేంద్ర ఐటి శాఖామంత్రి దేవాన్స్ చౌహన్‌కు, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి వెంకటేష్‌లకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నగర అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, నాగేంద్రలు రాష్ట్ర అతిథి గృహంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులు రైల్వే ప్రయాణానికి రైల్వే పాస్‌లపై రాయితీ పొందేవారని కరోనా తర్వాత రైల్వే పాస్ రాయితీ తొలగించారన్నారు. జర్నలిస్టులు వృత్తిగా సమాచార సేకరణకు ఉన్న రాయితీని వెంటనే పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ కోరుతున్నదన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితిని గుర్తించి, రైల్వే ప్రయాణాలపై రాయితీని అమలు చేయాలని అభ్యర్థించారు. వర్కింగ్ జర్నలిస్టులు ఇప్పటికే కోవిడ్ వంటి భయంకరమైన పరిస్థితుల్లో పనిచేశారు. కరోనా కారణంగా చాలా మంది జర్నలిస్టులు చనిపోయారని జర్నలిస్టులను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. కనీసం రైల్వే ప్రయాణాల్లోనైనా రాయితీని అమలు చేసి ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి తగు న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు విద్యాసాగర్,నాయకులు వినయ్ కుమార్, చంద్ర మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిని అందించాం.

1. కోవిడ్-19 లాక్ డౌన్ సమయంలో

ప్రెస్ కరెస్పాండెన్స్ రైల్వే పాస్ రాయితీ ఆగిపోయింది. ఇప్పుడు అన్ని రైళ్లు యథావిధిగా నడుస్తున్నాయి కానీ పునరుద్ధరించలేదు. వెంటనే అనుమతించండి.

2. ప్రెస్ కరెస్పాండెన్స్ రైల్వే పాస్ కలిగి ఉన్న జర్నలిస్టులకు ప్యాసింజర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో సీటింగ్ వరకు ఉచిత ప్రయాణం కల్పించాలి. రైల్వే జారీ చేసిన గుర్తింపు కార్డు ప్రయాణానికి అనుమతించాలి.

3. స్లీపర్ క్లాస్ అంతకంటే ఎక్కువ తరగతులకు ప్రస్తుతం ఉన్న 50 శాతం రాయితీని 75 శాతానికి పెంచాలి.

4. గరీబ్ రథ్ రైళ్లల్లో, తత్కాల్ టిక్కెట్లపై తగ్గింపు వర్తింపజేయాలి.

5. రిజర్వేషన్లలో జర్నలిస్ట్ కోట ఏర్పాటు చేయాలి.

6. ప్రత్యేక రైళ్లలో జర్నలిస్టులకు టిక్కెట్లపై రాయితీ ఇవ్వాలి.

7. ఆన్‌లైన్, మొబైల్ యాప్‌ల ద్వారా టికెట్ బుక్ చేసుకునే జర్నలిస్టులకు యథావిధిగా రాయితీ పొందేందుకు వీలుగా ఏర్పాటు కల్పించాలి.

# మీడియా అక్రిడిటేషన్ల గడువు పెంపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార శాఖ మీడియా అక్రిడేషన్ల గడువు మార్చి వరకు పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వ సమాచార శాఖ జారీ చేసిన ఉత్తర్వులను రాష్ట్రంలోని అన్ని జిల్లాల సమాచార శాఖ కార్యాలయాలకు పంపించారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులకు జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డులు 2022 డిసెంబరు 31వరకు చెల్లుబాటవుతాయి. ఆ మేరకు వారికి రోడ్డు రవాణా విభాగం బస్‌పాసులను జారీ చేసింది.

విలేకరులకు జారీ చేసిన మీడియా అక్రిడేషన్ల గడువును మార్చి 31వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు సమాచార శాఖ కమిషనర్ టి విజయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆ మేరకు జిల్లాలోని సమాచార శాఖ అధికారులు జిల్లా కలెక్టర్లకు తెలియజేసి అక్రిడిటేషన్ గడువును పొడిగించాలని ఆ ప్రకటనలో కోరారు. అక్రిడిటేషన్ల గడువు పొడిగించిన కారణంగా బస్సు పాసుల గడువు కూడా ఆ మేరకు పొడిగించడం జరిగింది. రోడ్డు రవాణా విభాగం అధికారులు కూడా ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మీడియా అక్రిడిటేషన్లు కొత్తవి జారీ చేయడానికి బదులుగా తాత్కాలికంగా రెన్యువల్ చేయడం పట్ల జర్నలిస్టుల్లో ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటికే అక్రిడిటేషన్లలో కోత విధించడం వల్ల చాలామంది అక్రిడిటేషన్ సదుపాయం కోల్పోయారు. చిన్నపత్రికల మాటైతే చెప్పనక్కరలేదు. ఈ తాత్కాలిక కొనసాగింపుతో సమాచార శాఖ ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందో అనే ఆందోళన ఉంది. జిల్లాల విభజన దీనికి తోడయింది. ఈసారి కొత్త జిల్లా కేంద్రాల నుంచి సమాచార శాఖ విభాగాలు పనిచేస్తాయా అనే అనుమానాలున్నాయి.

## ఆదోనిలో జర్నలిస్టుల నిరసన

గ్రామీణ జర్నలిస్టులపై వృత్తిపన్ను విధిస్తూ నోటీసులు జారీ చేయడాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ కర్నూలు జిల్లా ఆదోనిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. జిల్లా శాఖ ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఆదోనిలో ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సబ్ కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుక,టామని హామీ ఇచ్చారు.

### రాజంపేటకు అమలాపురానికి తేడా ఏమిటి?

రాజంపేటలో వృత్తిపన్ను చెల్లించమని నోటీసులు ఇచ్చి ఉపసంహరించుకున్నారు. గతంలో ఉపసంహరించుకున్న అనంతరం తిరిగి అమలాపురంలో నోటీసులు ఏ ప్రాతిపదికన ఇచ్చారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకటికి రెండుసార్లు నోటీసులు జారీ చేయడం వాణిజ్య పన్నుల శాఖ పనేనా, లేక పై నుంచి ఉన్న ఆదేశాల కారణంగా ఈ పరిస్థితి ఎదురవుతుందా అని యోచిస్తున్నారు.

# భారత్‌లో మానవహక్కులకు విఘాతం

భారతదేశంలో విద్వేషపూరిత ప్రసంగాలకు ప్రాముఖ్యం పెరిగింది. మీడియాపై దాడులు పెచ్చుమీరి పోతున్నాయి. మానవహక్కులను కాలరాచివేయడం బాగా ఎక్కువయింది. ఈ అంశాన్ని ఇటీవల విడుదల చేసిన ప్రపంచ మానవహక్కుల నివేదిక 2023లో ప్రస్తావించిన అంశాలను బట్టి అర్థమవుతున్నది. మీడియాలో నడుస్తున్న చర్చల సరళి, వాటిలో ప్రస్తావిస్తున్న అంశాలు ఎక్కువగా మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని విపరీతమైన వ్యాఖ్యలను చేస్తున్నాయని ఇటీవల సుప్రీంకోర్టు కూడా తప్పు పట్టింది. ఈ అంశంపై పర్యవేక్షణ చేయాల్సిన న్యూస్ బ్రాడ్‌కాస్టింగ్ అండ్ డిజిటల్స్ స్టాండర్డ్ అథారిటీ ఏమి చేస్తున్నదని కోర్టు ప్రశ్నించింది. గత వారం విడుదలైన మానవ హక్కుల నివేదిక జర్నలిజంపై, జర్నలిస్టులపై పెరిగిన నిఘా తదితర అంశాల ప్రస్తావన చేసింది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైన భారతదేశంలో ఇటువంటి పరిస్థితి చాలా ఆందోళనకరమనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. దీనితో పాటు ఆ నివేదికలో గతయేడాది నుంచి అరెస్టయిన అనేకమంది జర్నలిస్టుల గురించి ప్రస్తావించింది. గత ఏడాది అనేక అక్రమ కేసుల్లో ఇరికించి జర్నలిస్టులైన మహమ్మద్ జుబేర్, రూపేష్ కుమార్ సింగ్, సిద్ధికి కప్పన్ తదితరులను



జైళ్లలో ఉంచారు.

ఈ అరెస్టుల మాట అలా ఉంచితే కాశ్మీర్లో అంతకంటే భయంకరమైన పరిస్థితులు ఉన్నాయని ఆ నివేదిక పేర్కొంది. ఫహద్ షా, సత్‌పాల్ వంటి వారి అరెస్టులతో పాటు అనేక మానవహక్కుల ఉల్లంఘనలను ఆ నివేదిక ప్రస్తావించింది. 2019 ఆగస్టు నుంచి ఇప్పటివరకు ఒక్క కాశ్మీర్ లోనే 35 మంది జర్నలిస్టులను వివిధ అంశాలపై, వివిధ కేసుల్లో విచారణ పేరుతో దాడుల పేరుతో బెదిరింపుల పేరుతో భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని ఈ నివేదిక పేర్కొంది. జర్నలిస్టులు కాశ్మీర్‌లో స్వేచ్ఛగా తిరిగేందుకు కూడా వీల్లేని పరిస్థితులు ఉన్నాయని ఆ నివేదిక వివరించింది.

ప్రభుత్వం మానవహక్కుల బృందాలపై, మీడియాపై దాడులను తీవ్రతరం చేసేందుకు అన్ని రకాల ప్రయత్నాలను చేస్తోంది. అందుకు వీలుగా స్పైవేర్ పెగాసన్‌ను కూడా వినియోగించుకుంటున్నది. మీడియాపై దాడులు, కేసులు పెట్టేందుకు విరివిగా ఈ స్పైవేర్‌ను వినియోగించింది.

2022లో ఎన్డిటివిని సొంతం చేసుకున్న తీరు, అందుకు నిరసనగా అందులోని

వివిధ విభాగాలకు చెందిన వారు రాజీనామాలు చేసి వెళ్లిపోవడం ఎందుకు పెద్ద ఉదాహరణ. ఎన్డీటివిలో ఇండిపెండెంట్ యాంకర్‌గా ఉన్న రవీష్ కుమార్, ఆ బృందం అధ్యక్షుడు సుపర్ణా సింగ్, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ ఆర్జిత్ భట్టాచార్య, చీఫ్ టెక్నాలజీ అండ్ ప్రోడక్ట్ ఆఫీసర్ కమల్‌జిత్ సింగ్ బేడీ తదితరులు రాజీనామా చేశారు. వీరందరి రాజీనామాలతో ఎన్డీటివిపై పూర్తిగా ఆదానీ గ్రూపు తన ఆధిపత్యాన్ని సాధించింది. ఎన్డీటివి సంపూర్ణంగా వారి నియంత్రణలోకి వెళ్లిపోయింది.

ఇటీవలకాలంలో దేశంలోని ఛానళ్ల పరిస్థితిని పరిశీలిస్తే ఎన్డీటివి కొంతవరకు స్వతంత్రంగా పనిచేసిందని చెప్పవచ్చు. ప్రభుత్వానికి, కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాయకుండా నిలిచింది. విద్వేషప్రసంగాలు, విషం చిమ్మే ప్రచారాలకు దూరంగా, వేర్పాటు వాదనలకు భిన్నంగా పనిచేసింది. సుప్రీంకోర్టు ఛానళ్ల పనితీరుపై ఇటీవలకాలంలో చేసిన వ్యాఖ్యలను కూడా పరిగణనలోకి తీసుకుంటే అనేక ఛానళ్లలో సమాజంలో వైరుధ్యాలను రెచ్చగొట్టే కార్యక్రమాలను నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు సూచించింది. విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రసంగాలకు కారణమైన వారిపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కూడా ఆదేశించింది.

సుప్రీంకోర్టు విద్వేష ప్రసంగాలకు సంబంధించి సుదర్శన్ న్యూస్ టివిలో ప్రసారమైన ''యుపిఎస్‌సి జీహాద్'' ధర్మప్రచారం పేరిట "కరోనా జీహాద్''ల పేరుతో ముస్లింలకు వ్యతిరేకంగా బాహాటంగా సాగిన ప్రచారాలపై దాఖలైన పిటిషన్లపై విచారణ చేస్తున్నది. ఛానళ్లలో కొందరు యాంకర్లు బాధ్యతారహితంగా చేసిన వ్యాఖ్యలను కోర్టు తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. యాంకర్లపై కేవలం అపరాధరుసుం విధించడమే కాక అవసరమైతే విధుల నుంచి తొలిగించాలని కూడా కోరింది.

సుదర్శన్ టి, రిపబ్లిక్ టివి తమ సభ్యులు కాదని వారిపై తమ నియంత్రణ అమలుకాదని చెప్పిన న్యూస్ బ్రాడ్‌కాస్టింగ్ అండ్ డిజిటల్ స్టాండర్డ్స్ అథారిటీ (ఎన్‌బిడిఎస్ఎ) న్యాయవాది చేసిన వాదనపై వ్యాఖ్యానిస్తూ ఆ సంస్థ చేతగానితనాన్ని తప్పుబట్టారు. ఎన్‌బిఎన్‌డిఎ నిబంధనావళి అన్ని ఛానళ్లకు ఒకేరీతిలో అమలుకావడం ద్వారా మాత్రమే ఇటువంటి వాటిని నియంత్రించవచ్చని వారి న్యాయవాది సూచించారు.

సుప్రీంకోర్టు పరిశీలనను, వ్యాఖ్యలను అభినందించినప్పటికీ దీనికి శాశ్వత పరిష్కారం అవసరం. మీడియా వ్యవస్థపై పోలీసింగ్‌కు పాల్పడే చర్యల కంటే ప్రభుత్వం, పార్లమెంటు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రెస్‌కౌన్సిల్ స్థానంగా విస్తృత ప్రాతిపదికతో అధికారాలతో కూడిన మీడియా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం దీర్ఘకాల పరిష్కారమవుతుంది. గతంలో కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు ఈ మేరకు సానుకూలంగా వ్యాఖ్యలు చేశాయి. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల హయాంలో దీనిపై సానుకూల స్పందన ఉంది. కొన్నేళ్ల కిందట కేంద్రమంత్రిగా పనిచేసిన సుష్మాస్వరాజ్ మరిన్ని అధికారాలతో కూడిన మీడియా కౌన్సిల్ ఏర్పాటు అవసరమనే అభిప్రాయపడ్డారు.

టెలివిజన్ ఛానళ్ల పనితీరుపై సుప్రీంకోర్టు 2023 జనవరి 13న చేసిన వ్యాఖ్యలు విలువైనవి. ఛానళ్లు తమకు నిధులు ఇచ్చేవారి సొంత ఎజెండాలతో, వారి ప్రయోజనాలకు అనుగుణంగా, సంచలన వార్తలను సృష్టిస్తూ పనిచేస్తున్నాయి. విద్వేష ప్రసంగాలు తదితర అంశాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను విచారించిన అనంతరం జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ఈ అభిప్రాయానికి వచ్చారు. ఈ పిటిషన్లలో ఇటువంటి విద్వేష పూరిత ప్రసంగాలు కొనసాగకుండా ఉండేందుకు వీలుగా తగిన ఆదేశాలు చేయాలని తమ పిటిషన్‌లో వారు పేర్కొన్నారు.

న్యాయపరమైన ఆదేశాలకు తోడుగా పార్లమెంటు అధికారాలతో కూడిన మీడియా కౌన్సిల్‌ను ఏర్పాటు చేయడం మరింత ఉపయోగపడుతుంది. మీడియా యాజమాన్యాల వైఖరిలో మార్పు రావలసి ఉంది. మీడియా నిష్పాక్షికంగా కొనసాగేందుకు వీలైన చర్యలు చేపట్టడం ఒక కర్తవ్యంగా భావించినప్పుడు మాత్రమే ఎంతోకొంత మేరకు మార్పునకు వీలు కలుగుతుంది.



# గ్రామీణ జర్నలిస్టులకు వృత్తి పన్ను మినహాయించాలి

## కర్నూలులో జాయింట్ కలెక్టర్‌కు వినతి

జర్నలిస్టులకు వృత్తి పన్ను మినహాయించాలని కోరుతూ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ రాంసుందర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి టి.మద్దిలేటి, జిల్లా కార్యదర్శి బి.గోరంట్లప్ప లు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులపై ప్రభుత్వ వాణిజ్య పన్నుల విభాగం వృత్తి పన్ను విధిస్తూ నోటీసులు జారీ చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తోంది. గతంలో రాజంపేటలో జర్నలిస్టులకు వృత్తి పన్ను నోటీసులు జారీ చేశారు. నోటీసులు రద్దు చేయాలని రాష్ట్రంలోని జర్నలిస్టులు ఆందోళనలు చేయడంతో అపుడు ఆ నిర్ణయం వెనక్కు తీసుకున్నారు. తిరిగి మళ్లీ ఇపుడు అమలాపురంలో జర్నలిస్టులకు వృత్తి పన్ను నోటీసులను జారీ చేశారు. దానికి తోడు ఐదేళ్ల నుంచి బకాయిలు ఉన్నట్లు పేర్కొంటూ 12,500 చెల్లించాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, వేతనాల గురించి ఏ మాత్రం చొరవ చూపని ప్రభుత్వం వృత్తి పన్ను చెల్లించాలని నోటీసులు ఇవ్వడం సరైంది కాదు. జర్నలిస్టులుపై వృత్తి పన్ను భారం మోపడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యతిరేకిస్తోంది.ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులపై వృత్తి పన్ను భారం లేకుండా మినహాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇటు ప్రభుత్వం అటు యాజమాన్యాల ఒత్తిళ్ల మధ్య జర్నలిస్ట్‌లు నలిగిపోతున్నారు. చాలి చాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో వృత్తి పన్ను వేయడం సమంజసం కాదు. చాలా మంది జర్నలిస్టులకు ఉపాధి లేక జర్నలిస్ట్ వృత్తిని వదిలిపెట్టే పరిస్థితులున్న ఈ సందర్భాల్లో ఇలాంటి ఆర్థిక భారాన్ని వేయడం ప్రభుత్వం విరమించుకోవాలని ఆ దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తుంది. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలకు పిలుపునిచ్చి వృత్తి పన్ను రద్దు చేసేదాకా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉద్యమిస్తాం. ప్రభుత్వం తక్షణం వృత్తి పన్ను మినహాయింపు చేయాలని కోరారు.జాయింట్ కలెక్టర్ రాంసుందర్ రెడ్డి స్పందించి మాట్లాడుతూ ఈ విషయం పై వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో మాట్లాడతామని పూర్తి విషయాలను చర్చించి జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు, ఉపాధ్యక్షులు బసప్ప, నగర అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు విద్యాసాగర్, రమేష్, సహాయ కార్యదర్శి సునీల్ కుమార్, జిల్లా నాయకులు చంద్రమోహన్, శ్రీనాథ్ రెడ్డి, నాగేంద్రుడు, మధు, సునీల్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు, అతిధిగా హాజరైన ఐఎఎస్ అకాడెమీ అధిపతి బాలలత, హెచ్‌యుజె కార్యవర్గ సభ్యులు




గ్రామీణ జర్నలిస్టులపై వృత్తిపన్ను విధిస్తూ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ కర్నూలు జిల్లా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మిగనూరులో నిరసన వ్యక్తం చేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు

# ఫెడరేషన్ కర్నూలు నియోజకవర్గ కమిటి ఎన్నిక

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) కర్నూలు నూతన నగరకమిటి ఎన్నిక కలెక్టర్ కార్యాలయంలోని డ్వామా సమావేశం భవనంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిన్న రామాంజనేయులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కమిటీ సమావేశానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.మద్దిలేటి, జిల్లా అధ్యక్షకార్యదర్శులు కె.బి.శ్రీనివాసులు, గోరంట్లప్ప, జిల్లా ఉపాధ్యక్షులు బనప్పలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ జర్నలిస్టుల అభ్యున్నతికి ఏపీడబ్ల్యూజేఎఫ్ ఎంతగానో కృషి చేస్తుందన్నారు. రాష్టంలో అతిపెద్ద జర్నలిస్ట్ సంఘంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉందని అందుకు ప్రతి జర్నలిస్ట్ పాత్ర ఎంతగానో ఉందన్నారు. కర్నూలు నగర కమిటీ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో మంచి ఉద్యమాలు చేసిందని ఇలాంటి పోరాటాలు ముందు ముందు మరింతగా చేయాలన్నారు. నగరంలో చాలా మంది జర్నలిస్టులకు ఇంటిస్థలాలు లేవని అలాంటి వారికోసం కార్యాచరణ రూపొందించాలన్నారు. జగన్నాథం గట్టు ప్రాంతంలో జర్నలిస్టు స్థలాలకు వెళ్ళడానికి మౌలిక సదుపాయలు కల్పించేందుకు కృషి చేయాలన్నారు. అక్రిడేషన్ గడువు ఈ డిశంబర్‌కు ముగుస్తుందని వాటి రెన్యూవల్ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని తక్షణమే రెన్యువల్స్ చేసేలా నిరసనలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నూతన నగర కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నగర అధ్యక్షులుగా శివకుమార్, నగర కార్యదర్శిగా నాగేంద్ర, కోశాధికారిగా నజీర్ బాషా, ఉపాధ్యక్షులుగా విద్యాసాగర్, సునీల్ కుమార్, రమేష్, సహాయ కార్యదర్శులుగా రమేష్, చంద్రమోహన్, శ్రీరాములు, ఈ.సి మెంబర్లుగా కాణాల జయబాబు, వెంకటేష్, శ్రీరామ్, అభిలాష్, నాగరాజు, మధుబాబు, గంగాధర్, సుంకన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ యూసుఫ్ ఖాన్, కల్లూరు మండల నాయకులు మధు, నాగేంద్రుడు, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి జిల్లా కమిటీ తరపున అధ్యక్ష కార్యదర్శులతో పాటు రాష్ట్ర కార్యదర్శి టి.మద్దులేటి అభినందనలు తెలియజేశారు. త్వరగా సభ్యత్వ నమోదు కార్యక్రమం ముగించాలని కర్నూలు నియోజకవర్గ కమిటీని కోరారు.







# చింతలపూడి నియోజకవర్గ కమిటీ ఏర్పాటు

చింతలపూడి ఏపీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నది. ఈ మహాసభకు ముఖ్య అతిథులతో పాటు పరవేశం రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు. ఫెడరేషన్ కార్యదర్శి కేఎస్ శంకర్రావు మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఎన్నిక జరగడం సంతోషం, అలాగే జర్నలిస్ట్ సోదరులు నిజాలను నిర్భయంగా రాయాలన్నాడు. సమస్యలపై పోరాటానికి ఫెడరేషన్ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యఅతిథిగా చింతలపూడి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు మిషన్ హెూప్ సంస్థ అధినేత సంఘ రోషన్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. రోషన్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఎవరికి ఏ అవసరం వచ్చినా సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటానని, జర్నలిస్టులు అంటే తనకు ఎంతో అభిమానం అని అన్నారు. ఎటువంటి భేదభావాలు లేకుండా తమ సేవలు అందిస్తున్న జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారని అంటే తనకు ఎంతో ఇష్టమైన విషయమని ఆయన చెప్పారు. ప్రజలకు, ప్రభుత్వానికి, నాయకులకు, అధికారులకు వారధిగా ఉంటూ రాష్ట్ర దేశ అభివృద్ధికి జర్నలిస్టులు ఎంతో సహకారం అందిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిధి జంగారెడ్డిగూడెం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు రాపూరి కృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులు అంటే తనకు ఎంత అభిమానం అని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదుల్లా పనిచేస్తున్నారని తెలియజేశారు. కొత్తగా ఏర్పడిన కార్యవర్గం చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సమానంగా పనిచేయాలని జర్నలిస్టులకు రావలసిన అక్రిడిటేషన్లు, గృహవసతి, జర్నలిస్టుల పిల్లల విద్య కోసం చెల్లించే ఫీజులో రాయితీ తదితర అంశాల కోసం కృషి చేయాలని కార్యవర్గానికి సూచించారు. నూతన కార్యవర్గ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు నాగ చెన్నారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఎటువంటి ఇబ్బంది కలిగినా ఫెడరేషన్ తరపున ముందుండి పోరాటం చేస్తామని ఎటువంటి ఇబ్బంది కలిగిన కార్యవర్గంలో తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ప్రింట్ ఎలక్ట్రానిక్ అండ్ సోషల్ మీడియా మిత్రులు కూడా కలిసి రావాలని వారిని కూడా ఈ

కార్యవర్గంలో గుర్తించి సమాన హోదా కల్పిస్తామని ఇటువంటి తేడాలు లేకుండా చూస్తామని ఆయన తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సమావేశానికి హాజరైన అతిథులు, ఫెడరేషన్ నాయకులు అభినందించారు. అంకితభావంతో పనిచేసి ఫెడరేషన్ ప్రతిష్ట నిలబెట్టాలని కోసరారు. అందుకు ప్రతిగా ఎన్నికైన అధ్యక్షులు చెన్నారావు చిత్తశుద్ధతో పనిచేసి తమ కమిటీ బాధ్యత నిలబెట్టుకుంటుందన్నారు. చింతలపూడి నియోజకవర్గ నూతన కార్యవర్గంలోని సభ్యులు ప్రెసిడెంట్ కాంద్రేగుల నాగ చిన్నారావు, సెక్రటరీ కొలమండల శ్రీనివాసరావు, తంబి కుమార్ కోశాధికారి, సయ్యద్ మీర్ జాఫర్ అలీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, లక్కపాము వెంకటేష్ వైస్ ప్రెసిడెంట్, మన్నేపల్లి రవి జాయింట్ సెక్రటరీ, గంధం నాగేశ్వరరావు ఏ రంగారావు నత్త వెంకటేశ్వరరావు సరిపల్లి పెద్దిరాజు కడలి గారికి షేక్ అహ్మద్ భాషా ఈసీ మెంబర్లుగా ఎన్నుకోవడం జరిగింది.





చీపురుపల్లి నియోజకవర్గ ఎపిడబ్ల్యుజెఎఫ్ సమావేశ దృశ్యాలు



# ఎపిబిజెఎ ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఏపీ బీజేఏ ఎన్టీఆర్ జిల్లా సమావేశం రాష్ట్ర కార్యాలయంలో జరిగింది . సమావేశానికి కన్వీనర్ అబ్దుల్ అలీమ్ అధ్యక్షత వహించారు. సమావేశంలో గౌరవ సలహాదారు జి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాస్ రావు పాల్గొని బిజెఏ కార్యకలాపాల గురించి వివరించారు. బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, జర్నలిస్టుల సంక్షేమానికి తగిన కార్యక్రమాలను తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది.

ఎపిబిజెఎ కార్యకలాపాల గురించి చేపట్టాల్సిన పనుల గురించి సలహాదారు జి.ఆజ,నేయులు వివరించారు. ప్రధానకార్యదర్శి శ్రీనిసానరావు మాట్లాడుతూ జిల్లాల వారీగా మహాసభలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఎన్టీఆర్ జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్టు చెప్పారు. త్వరలోనే మిగిలిన జిల్లాల్లో మహాసభలను పూర్తిచేసి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేస్తామన్నారు. అందుకు అన్ని జిల్లా శాఖలు తమ వంతు సహకార్ని అందించాలని కోరారు. అన్ని జిల్లాల మహాసభలను పూర్తి చేసుకుని రాష్ట్ర మహాసభను పెద్దఎత్తున నిర్వహించేందుకు జిల్లాల నాయకులు సిద్ధం కావాలని వక్తలు సభికులను కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఎన్టీఆర్ జిల్లా ఏపీ బీజేఏ అధ్యక్షులుగా అబ్దుల్ అలీమ్ , కార్యదర్శిగా వివిఎస్ మధు, ఉపాధ్యక్షులుగా ఎం లీల, ఓ క్రాంతి, కే వెంకట్రావు, సంయుక్త కార్యదర్శులుగా వి సాంబశివరావు, ఏ సునీల్ కుమార్, షేక్ యాకూబ్ , లికోశాధికారిగా ఎస్ శంకర్, కార్యవర్గ సభ్యులుగా ఏవివీ శ్రీనివాసరావు, ఆరుద్ర, కొడాలి నాగేశ్వరరావు , కె. శ్యాం, గరికపాటి సురేష్ ఎన్నికయ్యారు త్వరలో కృష్ణా జిల్లా కమిటీ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని, అవనిగడ్డ తదితర కేంద్రాల్లో సభ్యత్వ నవోదు కార్యక్రమం చేపట్టామని జిల్లాలోని అన్ని కేంద్రాల్లో సభ్యత్వ నమోదు జరుగుతున్నదన్నారు. ఎన్నికైన నూతన కమిటీకి అభినందనలలలు తెలియజేశారు.




ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో 2023 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర, నగర నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు.



ఏపీడబ్ల్యూజేఎఫ్ కర్నూలు నగర కమిటీ ఆధ్వర్యంలో నగర అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన జిల్లా ఉపాధ్యక్షుడు బసప్ప 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలతో కేక్ కట్టింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి నాగేంద్ర,జిల్లా నాయకులు చంద్రమోహన్, నగర ఉపాధ్యక్షుడు రమేష్, నగర సహాయ కార్యదర్శి శ్రీరాములు, నగర నాయకులు గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి

పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు అన్నారు. విజయవాడలోని విద్యాధరపురం లేబర్ కాలనీ కళ్యాణ మంటపంలో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ పశ్చిమ నియోజకవర్గ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సర్వసభ్య సమావేశానికి నగర అధ్యక్షులు కలిమిశ్రీ అధ్యక్షత వహించారు. సభ ప్రముఖ్యాన్ని గురించి కార్యదర్శి ఎం.బి.నాథన్ వివరించారు. అనంతరం అతిథులు హాజరైన నాయకులు మాట్లాడారు. కమిటీ అధ్యక్షుడిగా అండ్ నరేంద్ర, కార్యదర్శిగా వి యు ఫణి కుమార్, సహాయ కార్యదర్శిగా వి కృష్ణారెడ్డి, కోశాధికారిగా కే శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. ఫెడరేషన్ నగర అధ్యక్షుడు కే సాంబశివరావు, కార్యదర్శి ఎంబీనాథన్, రాష్ట్ర నాయకులు శాంతి, ఖాజావలి, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులు వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జర్నలిస్టులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం ఇప్పటి వైసీపీ పాలకులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు ఇవ్వాలని అలాగే హెల్త్ కార్డులు నిర్ణయిత సమయంలో కేటాయించాలని కోరారు. వృత్తి పరంగా జర్నలిస్టులు అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని వారి కోసం ప్రమాదబీమా పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఒ.శాంతి మాట్లాడుతూ సంఘ నిర్మాణంపై జిల్లా నాయకులు దృష్టి సారించి నగరంలోని మిగిలిన నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటుచేసి జిల్లా మహాసభ జరుపుకునేందుకు సంసిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు కే సాంబశివరావు కార్యదర్శి ఎంబీనాథన్, ఫెడరేషన్ జిల్లా నాయకులు ఎస్ కే ఖాజావలి, నగరనాయకుల సోమశేఖర్ పలువురు పశ్చిమ జర్నలిస్టులు పాల్గొన్నారు.






ఆళ్ళగడ్డ నియోజకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి బి.గోరంట్లప్ప, సమావేశానికి హాజరైన జిల్లా నాయకులు




ఏలూరు నియోజకవర్గ సమావేశంలో ఎన్నికైన నూతన కమిటీ నాయకులతో ఫెడరేషన్ రాష్ట్ర, జిల్లా నాయకులు




# సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ కృషి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం ఫెడరేషన్ కృషి చేస్తున్నదని ఏలూరు నియోజకవర్గ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ సంఘ నిర్మాణంపై జిల్లా శాఖలు దృష్టి సారించి జిల్లా మహాసభల నిర్వహణకు సంసిద్ధం కావాలని పిలుపిచ్చారు. ఫెడరేషన్ నాయకులు ఎ.కొండబాబు మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో సంఘ నిర్మాణం కోసం చేసిన కృషి గురించి వివరించారు. ఎపిడబ్ల్యూజేఎఫ్ ఏలూరు నగర శాఖ మహాసభ స్థానిక ఏపీ ఎన్జీవో హొంలో నవంబరు 30వ తేదీ జరిగింది. ఏలూరు నియోజకవర్గ నూతన కార్యవర్గ అధ్యక్షునిగా మీసాల సూర్య శివప్రసాద్, కార్యదర్శిగా సుబ్రహ్మణ్యం, కోశాధికారి చదలవాడ ప్రతాప్, ఉపాధ్యక్షులుగా నజీ, నాని బాబు, సహాయ కార్యదర్శిగా ప్రసాద్, ఎం రామకృష్ణ లు ఎన్నికయ్యారు. పత్రికకు అధినేతగా ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టులందరి హక్కుల పరిరక్షణకు పోరాడుతామని చెప్పారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల ఇన్‌చార్జ్ నవీన్ రాజ్, సంఘ నాయకులు శంకర్రావు, ప్రతాప్, జబీర్ సోమశేఖర్, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ గంగరాజు, రామారావు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ఏలూరు నియోజకవర్గ కమిటీని సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఎన్నికైన కమిటీకి ఫెడరేషన్ నాయకులు అభినందనలు తెలియజేశారు.



# ఎం ఎన్ ప్రసాద్ కన్నుమూత



రాయలసీమకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎం ఎన్ ప్రసాద్ ( నరసింహ ప్రసాద్) (57) హఠాత్తుగా తిరుపతిలో కన్నుమూశారు. ఎం ఎన్ ప్రసాద్ ఎం ఏ (సైకాలజీ) చదివిన అనంతరం 1989లో ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్ ఎడిటర్గా చేరాడు. ఆయన చిత్తూరుర జిల్లా ఎస్పి పీ ఆర్ ఒ గా ఆరేళ్లు పనిచేశాడు. తరువాత సాక్షి డెస్క్‌లో చేసి అక్కడనుంచి బయటకు వచ్చి ఆంధ్రప్రభలో దాదాపు ఆరేడేళ్ళు డెస్క్ ఇన్ చార్జ్‌గా పని చేశాడు. ఏడాది పాటు నేటి మనదేశం/ స్కై లైన్ పత్రికల డెస్క్ ఇన్ చార్జిగా కూడా పనిచేశాడు. తరువాత తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్‌లో అక్క దగ్గరే ఉన్నాడు. గత ఇదారేళ్లుగా రేణిగుంట రోడ్డు లోని కాటన్ మిల్ ఎదురుగా ఉన్న స్వంత ఇంటిలో ఒంటరిగా ఉంటున్నాడు. తరచుగా పరిచయస్తులతో మాట్లాడుతూ ఉండేవాడు. ఈ మధ్య పెద్దగా బయట కనిపించలేదు. ఆయన ఉన్న ఇంటిలో నుంచి దుర్వాసన వేస్తుండటంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా కాళహస్తిలో ఉన్న అతని సోదరుడికి తెలియచేసి శవాన్ని బయటకు తీశారు. ఇంట్లో మంచం మీద దోమ తెర మధ్యలో పడుకుని అలాగే మరణించాడని, శవం పరిస్థితిని బట్టి రెండు రోజుల కిందట చనిపోయి ఉండవచ్చునని పోలీసులు చెబుతున్నారు. ప్రసాద్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా గతంలో పనిచేసిన దుర్గా ప్రసాద్ బావ మరిది.

# అనాధలకు దుప్పట్లు పంచిన ఫెడరేషన్ నాయకులు

సేవా కార్యక్రమాలు నిజమైన నిరుపేదలకు చేరినప్పుడు కలిగే ఆనందం విలువ కట్టలేనిదని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మండపేట నియోజకవర్గ కోశాధికారి తాతపూడి సుధీర్ అన్నారు. మండపేట పట్టణంలో బస్టాండ్, దేవాలయ అరుగులపై నిద్రించే అనాధలకు ఆయన తన సొంత ఖర్చుతో దుప్పట్లు పంపిణీ చేశారు. అర్ధరాత్రి సమయంలో తన జర్నలిస్ట్ మిత్రుడు శ్రీనివాస్‌తో కలిసి రోడ్లపై ఉన్న అనాధలను గుర్తించి వారికి దుప్పట్లు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అర్ధరాత్రి సమయాల్లో కొందరు కప్పుకునేందుకు ఎలాంటి అవకాశం కూడా లేని పరిస్థితుల్లో చలికి వణుకుతూ, దోమలతో ఇబ్బందులు పడుతూ కనిపించడం బాధించిందన్నారు. ఇటువంటి నిజమైన బాధితులకు సహాయం చేయాలనే ఉద్దేశంతో 50 మందికి దుప్పట్లు కొనుగోలు చేసి అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుధీర్ ను జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు రెడ్డి ఓమేష్, వేమగిరి నూకరాజులు అభినందించారు. ఫెడరేషన్ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నది.

# ప్రజాశక్తి విలేఖరి పాంచజన్య మృతి



మోపిదేవి మండల ప్రజాశక్తి విలేఖరి పాంచజన్య విధి నిర్వహణలో ఉండగా తీవ్ర అస్వస్థతకు గురై మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం తీసుకు వెళు తుండగా మృతి చెందారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏపిడబ్ల్యుజెఎఫ్) కృష్ణా జిల్లా శాఖ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నది.



విజయవాడ నగర ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పశ్చిమ నియోజకవర్గ సమావేశ దృశ్యం

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా గవర్నర్ ఇచ్చిన హై టీ విందులో పాల్గొన్న జర్నలిస్టులు





జర్నలిస్టులకు ఉన్న రైల్వే పాస్ సదుపాయాన్ని కొనసాగించాలని కోరుతూ కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేసిన కర్నూలు ఫెడరేషన్ నాయకులు





# ఎట్టకేలకు కప్పన్‌కు బెయిలు

దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన హత్రాజ్ కేసులో అరెస్టయిన జర్నలిస్టు సిద్ధిఖి కప్పన్‌కు కోర్టు బెయిలు మంజూరు చేసింది. దాదాపు రెండేళ్లకు పైగా ఉత్తరప్రదేశ్ జైల్లో మగ్గుతున్న అల్‌జజీరా విలేకరి సిద్దికి కప్పన్ విడుదలకు నోచుకున్నారు. లక్నోలోని ప్రత్యేక కోర్టు బెయిలు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయనపై నమోదైన రెండు కేసుల్లో బెయిలు లభించింది.

"దుర్మార్మమైన చట్టాలకు వ్యతిరేకంగా నా పోరాటం కొనసాగిస్తాను. బెయిలు లభించిన తరువాత కూడా నన్ను జైల్లోనే పెట్టారు. నేను జైల్లో ఉండడం మూలంగా ఎవరికి మేలు కలుగుతుందో తెలియదు. ఈ రెండేళ్లు నాకు చాలా కష్టమైన కాలం, అయినా నేను ఎవరికీ భయపడను."

**- సిద్ధిఖి కప్పన్**